
సోన్ : బీఆర్ఎస్‌లో చేరిన ముజ్గి గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం సభ్యులు


నిర్మల్‌టౌన్ : మంత్రికి మద్దతు పలుకుతున్న దివ్యాంగులు


దిలావర్‌పూర్ : న్యూ లోలంలో ప్రచారం చేస్తున్న నాయకులు

# మరో సారి ఆశీర్వదించండి

- నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా..
- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- ప్రతి గడపను తడుతూ.. ఆప్యాయంగా పలుకరిస్తూ..
- నిర్మల్‌లో మంత్రి ఇంటింటా ప్రచారం
- ఊరూరా ఉధృతంగా..


సారంగాపూర్ : జామ్‌లో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న మంత్రి కుటుంబ సభ్యులు


నిర్మల్ అర్బన్ : బీఆర్ఎస్‌లో చేరిన యువతతో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ అర్బన్, నవంబర్ 14 : బీఆర్ఎస్ పాలన గడపగడపకూ సంక్షేమ పథకాలు అందాయని, తనను మరోసారి ఆశీర్వదించాలని నిర్మల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నిర్మల్‌లోని చింతకుంట వాడ, పాత బస్టాండ్, పింజరి గుట్ట కాలనీలో మంత్రి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో సారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మవద్దని కోరారు. బీజేపీకి మతమే ప్రధాన ఎజెండా అని ప్రజలు దీన్ని గుర్తించి నిర్మల్‌కు ఎవరి వల్ల మంచి జరుగుతుందో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ నిర్మల్‌లో కరుమరుగైందని తెలిపారు. నిర్మల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆదరించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మారు గొండ రాము, ఎఫ్ఏసీఎస్ చైర్మన్ ధర్మాజీ రాంజేందర్, కౌన్సిలర్ అడ్ప విజయలక్ష్మీ పోశెట్టి, గండ్రత్ రమణ, గండ్రత్ రమేశ్, పాకాల రాం చందర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ వైపే ప్రజలంతా : మంత్రి**

నిర్మల్ అర్బన్, నవంబర్ 14 : బీఆర్ఎస్ వైపే నియోజక వర్గ ప్రజలు ఉన్నారని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. మంగళవారం నిర్మల్‌లోని గొల్లపేట్ కాలనీకి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పాలనను ప్రత్యక్ష్యంగా చూసిన ప్రజలు విసుగు చెందారని పేర్కొన్నారు. బీఆర్ ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, ఎఫ్ఏసీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, అప్పాల గణేశ్, కొండ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. నిర్మల్‌లోని శాంతినగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వార్డు ఇంచార్జి నితిన్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నాయకులు కొండాజి రాఘవేంద్రచారి, జొన్నల మహేష్, బషీర్, సాయికృష్ణ, షబ్బా, బీఆర్ఎస్ నాయకులు కాలనీ వాసులు తదితరులున్నారు.

**బీఆర్ఎస్‌లో పలువురి చేరిక**

సోన్, నవంబర్ 14 : నిర్మల్ మండలం ముజ్గి గ్రామానికి చెందిన 150 మంది మున్నూరుకాపు సంఘ సభ్యులు, వెంగ్వాపేట్ గ్రామానికి చెందిన యువకులు 50 మంది మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువాలె కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రాజమణి మల్లేశ్, ఎంపీటీసీ సంతోష్, నాయకులు నానం నాగేంద్ర, నారాయణరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే నిర్మల్ మండలం తల్వేద గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి వీసత్యనారాయణగౌడ్, ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పారిశ్రామికవేత్త అల్లోల తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ పద్మ రమేశ్, నాయ కులు శ్రీనివాస్, శంకర్, రమణాగౌడ్, రాజు పాల్గొన్నారు. కాగా అలాగే సోన్ మండలం కడ్తాల్, గంజాల్, కూచన్ పెల్లి, బొప్పారం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. బీఆర్ఎస్ అధికార ప్రతినిధి అమరవేణి నర్సా గౌడ్, బీసీ నాయకుడు అన్ముల భాస్కర్, నాయ కులు గణేశ్‌గౌడ్, బండి లింగన్న, సాయన్న, విజయ్‌గౌడ్, నర్సాగౌడ్, వెంకటేశ్వర్‌గౌడ్, గంగాధర్ గౌడ్, రాజేందర్‌గౌడ్, మహేందర్, పోశెట్టి, శివారెడ్డి, సమీర్, తదితరులున్నారు. అదే విధంగా కూచన్‌పెల్లిలో దళిత సంఘాల నేత, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ముడుసు సత్యనారా యణ ప్రచారం చేశారు.

**లక్ష్మణచాందలో..**

లక్ష్మణచాంద, నవంబర్ 14 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో లక్ష్మణచాంద లోని ఎస్సీ కాలనీకి చెందిన 100 మంది మహిళలు మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి వారిని సాదరంగా ఆహ్వానించి బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మూడోసారి గెలుపుకోసం తాము కదిలివచ్చినట్లు పేర్కొనడంతో మంత్రి వారికి ధన్యవాదాలు తెలిపారు. పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న మంత్రిని మరోసారి గెలిపించుకుంటామని వారు పేర్కొన్నారు. వారి వెంట డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జి, మంత్రి సోదరుడు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, మంత్రి సోదరుడు అల్లోల సురేందర్ రెడ్డి, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, మండల బీఆర్ఎస్ కన్వీనర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో గడగడపకూ ప్రచారం చేస్తున్నారు. రైతులు, వృద్ధులు, మహిళలు మద్దతు ప్రకటిస్తున్నారు.

**జామ్‌లో మంత్రి కోడలు ప్రచారం**

సారంగాపూర్, నవంబర్ 14 : జామ్ గ్రామంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కోడలు అల్లోల దివ్యారెడ్డితో పాటు కుటుంబ సభ్యులు ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలించాలన్నారు. మార్కెట్ చైర్‌పర్సన్ అశ్రుతరెడ్డి, ఎంపీటీసీ మహిపాల్ వనజ, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్రం దినేశ్, మార్కెట్ డైరెక్టర్ ఒడ్డపెల్లి రమేశ్, నాయకులు మహిపాల్ నారాయణ, బోసాని భోజన్న, చిన్నోల్ల నర్సయ్య, ప్రవీణ్, జక్కుల రమేశ్, పట్వారి భోజన్న, టెంబరేని భోజన్న, గుద్దేటి ప్రకాశ్, రంకుల సాయన్న పాల్గొన్నారు.

**దిలావర్‌పూర్‌లో..**

దిలావర్‌పూర్, నవంబర్ 14 : న్యూ లోలం, బన్సపల్లీ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుడు, మంత్రి అల్లుడు రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఇంద్రకరణ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బన్సపల్లి సహకార సంఘం చైర్మన్ పీవీ రమణారెడ్డి, నాయకులు అనిల్, దనే రవి, కొడే నవీన్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, సక్కారాం, స్వామిగౌడ్, బొడ్డు గంగయ్య, బుచ్చన్న, సాయన్న, సాయి, అనిల్, రమణ, సప్పల రవి తదితరులు పాల్గొన్నారు.

**మామడలో..**

లక్ష్మణచాంద(మామడ), నవంబర్ 14 : బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం మామడ మండలంలో ముమ్మరంగా సాగుతున్నది. పోతారం గ్రామంలో డీసీసీబి డైరెక్టర్ చిక్యాల హరీశ్ కుమార్, గాయిద్‌పెల్లి, కిషన్‌రావుపేట, తోడిగూడ గ్రామాల్లో డీసీసీబి మాజీ చైర్మన్ రాంకిషన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ చంద్రశేఖర్ గౌడ్, మండల రైతుబంధు సమితి కన్వీనర్ గంగారెడ్డి, గాయిద్‌పెల్లి సర్పంచ్ రాందాస్, నవీన్‌రావు, ముత్య పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పార్టీకే సంపూర్ణ మద్దతు**

నిర్మల్ టౌన్, నవంబర్ 14 : దివ్యాంగుల పెన్షన్‌ను భారీగా పెంచిన బీఆర్ఎస్ పార్టీకే మద్దతునిస్తున్నట్లు దివ్యాంగుల సంక్షేమ సంఘం జేఏసీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నిర్మల్‌లో సమావేశం నిర్వహించారు. స్థానిక మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి నివాసంలో యువ నాయకుడు గౌతంరెడ్డికి మద్దతు పత్రాన్ని అందించారు. నాయకులు సట్టి సాయన్న, ఇసాక్ అలీ, క్రాంతి కుమార్, స్వప్న, రియాజ్, మధు, శివ, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే గుల్జార్ మార్కె ట్, షేక్‌షాపేట్, బర్కత్‌పుర, తదితర కాలనీల్లో బీఆర్ఎస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నాయకులు నహీమొద్దీన్, నజీర్, అబీబ్, సలీం, తదితరులు పాల్గొన్నారు. కళానగర్, శరత్‌మహాల్, జోహార్‌నగర్ కాలనీలో బీఆర్ఎస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

## మూడు నెలల జైలు శిక్ష

లక్ష్మణచాంద, నవంబర్ 14 : పోలీసులపై దాడిచేసిన వారికి మూడు నెలల జైలు శిక్ష, 500 జరిమానా విధించారని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం 2016 ఏప్రిల్ 4న, లో వైన్‌షాపు వద్ద పత్తిపాక గంగన్న, ఎద్దని ముత్తన్నలు వైన్‌షాప్ సిబ్బందితో గొడవ చేశారు. దీంతో వైన్‌షాప్‌లో పనిచేస్తున్న దిలీప్ పోలీసులకు సమాచారం అందించారు. హెడ్ కానిస్టేబుల్ జనార్దన్ గౌడ్, కానిస్టేబుల్ గంగయ్య చేరుకొని సర్దిచెబుతుండగా వారు దాడి చేశారు. దీంతో వారిపై కేసు నమోదైంది. వారిపై నేర నిర్ధారణ జరుగడంతో మంగళవారం నిర్మల్ జిల్లా ప్రథమశ్రేణి న్యాయ మూర్తి ఆర్ అజయ్ కుమార్ నిందితులకు మూడు నెలల జైలు, రూ.500 జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

## మంత్రి ప్రత్యేక పూజలు

నిర్మల్ అర్బన్, నవంబర్ 14 : నిర్మల్ లోని బంగల్‌పేట్ మహాలక్ష్మీ అమ్మ వారిని మంగళవారం అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సతీసమేతంగా దర్శించుకున్నారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు అల్లోల గౌతం రెడ్డి, మంత్రి కుటుంబసభ్యులు తదితరులున్నారు.

## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు

నిర్మల్ టౌన్, నవంబర్ 14 : ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జనరల్ అబ్జర్వర్ రవిరంజన్ కుమార్ విక్రమ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత భవనంలో ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూం, ఎంసీఎంసీ, మీడియా కేంద్రాన్ని సందర్శించారు. ఎన్నికల నియామవళి, సర్వే బృందాలు చేపడుతున్న చర్యలు, కాల్ సెంటర్ పని చేసే విధానం, లొకేషన్, వెబ్‌కాస్టింగ్, సివిజిల్ ఫిర్యాదులు, తదితర అంశాలను తెలుసుకున్నారు. అనంతరం మీడియా కేంద్రాన్ని పరిశీలించారు. చానెళ్లలో రాజకీయ పార్టీల నాయకుల ప్రచారాన్ని ఆరా తీశారు. పరిశీలకులు గోపాలకృష్ణ, జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, అధికారులు తిరుమల, సందీప్, మోహన్‌సింగ్, నరేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

నిర్మల్ అర్బన్, నవంబర్ 14 : నిర్మల్‌లో పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ ఉన్నత పాఠశాలతోపాటు తదితర పాఠశాలల్లో వేడుకలు జరిగాయి.


అల్ఫోర్స్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు